సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024







# తెలుగు సినీ నట దిగ్గజం

# ఏఎన్ఆర్

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



తెలుగు సినీ రంగంలో దిగ్గజాలుగా ప్రఖ్యాతిగాంచిన రెండు మూలస్తంభాలు ఎవరు? అని ప్రశ్నిస్తే అనగానే తడుముకోకుండా అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు అని సమాధానం వస్తుంది. వీరిద్దరూ తెలుగు సినీపరిశ్రమలో అనేక సంచలనాలు సృష్టించి రెండు కళ్ళుగా విరాజిల్లారు. ఏఎన్ఆర్, ఎన్టీఆర్ పేర్లతో వీరిద్దరూ ప్రసిద్ధి చెందారు. ఏఎన్ఆర్ తన ప్రత్యేకమైన నటనాశైలితో అనేక పాత్రల్లో ఇమిడిపోయి ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్ర వేశారు. ఏఎన్ఆర్ 1924 సెప్టెంబర్ 20వ తేదీన పున్నమ్మ, వెంకటరత్నం దంపతులకు అప్పటి కృష్ణాజిల్లా గుడివాడ సమీపానగల నందివాడ మండలంలోని వెంకటరాఘవపురంలో జన్మించారు. ఏఎన్ఆర్‌కు నలుగురు అన్నయ్యలు. అందరికంటే చిన్నవాడు ఏఎన్ఆర్.



# తెలుగు సినీ నట దిగ్గజం ఏఎన్ఆర్

## సెప్టెంబర్ 20 అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి

బాల్యంలోనే తండ్రి చనిపోవడంతో ఆయనకున్న 25 ఎకరాల భూమిని అన్నదమ్ములు పంచుకున్నారు. కేవలం అయిదో తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. ఏ కళాశాలలో చదవని విద్యాధికుడు, ప్రపంచాన్ని, జీవితాన్ని విశ్వవిద్యాలయంగా భావించి ముందుకు సాగిన మహనీయుడు. ఆయన చేసిన పాత్రలు అజరామరం. వాగ్గేయకారుడు, చాణక్యుడు, విప్రనారాయణ, భక్తతుకారం, మహాకవి కాళిదాసు, దేవదాసు ఇత్యాది అనేక పాత్రలు ప్రేక్షకుల హృదయాలపై చరగని ముద్రవేశాయి. ప్రత్యేకమైన తలకట్టు, మీసకట్టు, ఆకట్టుకునే ఆహార్యతో ప్రేమికుడు, భగ్నప్రేమికుడుగా తనకుంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.

ఏఎన్ఆర్ బాల్యం

ఏఎన్ఆర్ బాల్యం నుండి పాటలు పాడటం, భజన బృందాలతో వెళ్ళడం చేసేవారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో సత్యహరిశ్చంద్ర నాటకంలో నారదుని పాత్రకు ఏఎన్ఆర్‌ను ఎంపిక చేశారు. ఏఎన్ఆర్ బాగా పాడుతున్నాడని భావించిన ఉపాధ్యాయుడు రెండోసారి ఆ నాటకాన్ని ప్రదర్శిస్తున్న సమయంలో చంద్రమతి పాత్రను ఇచ్చారు. తల్లి పున్నమ్మతో పాటు పెద్ద అన్నయ్య రామబ్రహ్మ నాటకాల్లో నటిస్తున్న ఏఎన్ఆర్‌ను ఎంతగానో ప్రోత్సహించారు. ఊళ్ళోవారు కూడా ఏఎన్ఆర్‌ను పిలిపించుకుని పద్యాలు పాడించుకునేవారు. ఇలా నాటకాల్లో పడిన ఏఎన్ఆర్ చదువును అశ్రద్ధ చేశారు.

### నాటకాల్లో ఏఎన్ఆర్

నటనలో రాణించాలంటే శిక్షణ అవసరం అని ఏఎన్ఆర్ అన్నయ్య రామబ్రహ్మ భావించారు. వెంటనే వారి ఊరికి చేరువలో ఉన్న కుదరవల్లి గ్రామంలోని నాటక మండలిలో చేర్పించారు. ఏఎన్ఆర్ ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు నిద్రలేచేవారు. పశువుల పాకను శుభ్రపరచి, కాలకృత్యాలు తీర్చుకుని, భోజనం చేసిన పిదప 2 కి.మీ. దూరాన ఉన్న కుదరవల్లి గ్రామానికి కాలినడకనె వెళ్ళే నాటకాల రిహార్సల్స్ చేసేవారు. హార్మోనిస్ట్ భద్రాచారి వద్ద పద్యాలు పాడటంలో ఏడాది పాటు శిక్షణ పొందారు. సాయంత్రం ఇంటికి చేరిన పిదప తల్లికి పనిలో సాయం చేసేవారు. బాల్యం నుండి పొదుపు అంటే ఏఎన్ఆర్‌కు చాలా ఇష్టం. ధనాన్ని నీళ్ళప్రాయంలా ఖర్చు పెట్టడానికి ఆయన వ్యతిరేకి. ఆరోజుల్లో రైతులు వరి పొలాలు కోత కోసిన పిదప కొన్ని కంకులు రాలి పొలంలో పడేవి. వాటిని ఏరుకోవడానికి పిల్లలకు వదిలేస్తారు. పొదుపు తెలిసిన ఏఎన్ఆర్ ఆ కంకులను ఏరుకుని అమ్మి వచ్చిద డబ్బుతో సంక్రాంతికి చొక్కా, నిక్కరు కుట్టించుకునేవారట. బాల్యంలోనే కనకతార నాటకంలో తార అనే ఆడ వేషాన్ని వేసి పద్యాలు పాడి అందరినీ మెప్పించారు. అనంతరం వీరరాఘవయ్య, శ్రీరామమూర్తి తదితరుల వద్ద పద్యాలు పాడటంలో ఇంకా మెరుగైన శిక్షణను పొందారు. ఏఎన్ఆర్ నాటకాలను చూసి మురిసిపోయిన అన్నయ్య రామబ్రహ్మం సినీరంగంలో పంపిస్తే బాగుంటుందనే అలోచన చేశారు. ఆ సమయంలో హీరోయిన్ కన్నాంబ, ఆమె భర్త కడాలి నాగభూషణం వారు తీస్తున్న తల్లిప్రేమ చిత్రం కోసం ఏఎన్ఆర్‌ను 1939 ప్రాంతంలో మద్రాసు తీసుకుని వెళ్ళారు. ఈ పాత్రకోసం ఏఎన్ఆర్ నాలుగు నెలలపాటు మద్రాసులో ఉన్నారు. కథకు మెరుగులుదిద్దిన తరువాత ఆ పాత్రను తొలగించడంతో నెలకు పాతిక రూపాయల చొప్పున నాలుగు నెలలకు వందరూపాయలు ఇచ్చి ఏఎన్ఆర్‌ను తిరిగి పంపించివేశారు. ఏఎన్ఆర్ మద్రాసులో ఉండగా డి.ఎన్. నారాయణ వంటి అనేకమందితో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి ధర్మపత్ని అనే చిత్రం కోసం ఏఎన్ఆర్‌ను కొల్హాపూర్ పంపించారు. ఆ చిత్ర దర్శకుడు పి. పుల్లయ్య ఒక చిన్న పాత్ర ఇచ్చారు. ఈ చిత్రం 1941 జనవరి 10వ తేదీన 12 కేంద్రాలలో విడుదల చేశారు. ఏఎన్ఆర్ వయసు 15 ఏళ్లే కావడం విశేషం. 'ధర్మపత్ని' చిత్రంలో శాంతకు మారి, భానుమతి ముఖ్యపాత్రల్లో నటించారు. అయినప్పటికీ ఏఎన్ఆర్‌కు తగినంత గుర్తింపు రాలేదు. పారితోషికంగా వంద రూపాయలు ఇచ్చి తిరిగి ఊరికి పంపించివేశారు. ఊరికి వచ్చిన తరువాత సారంగధరలో ఒక చెలికత్తెగా, హరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి, మాతంగ కన్య పాత్రల్లో నటించారు. ఆ సమయంలో అంజలీదేవి కూడా ఏఎన్ఆర్‌తో నాటకాలు వేసేవారు. అప్పట్లో ముదినేపల్లిలో దర్శకుడు దుక్కిపాటి మధుసూదనరావు ఆశాజ్యోతి అనే ఒక సాంఘిక నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. వారికి కథానాయిక పాత్రకు ఎవరూ దొరకలేదు. ఏఎన్ఆర్ గురించి తెలుసుకుని వారి అన్నయ్యను సంప్రదించి ఆ పాత్రకు ఎంపిక చేశారు. తొలిసారిగా ఏఎన్ఆర్ సాంఘిక నాటకంలో స్త్రీ పాత్రను ధరించి మంచి పేరును సంపాదించుకున్నారు.






### జీవితాన్ని మలుపు తిప్పిన తెనాలి రైల్వే స్టేషన్

ఒకరోజు తెనాలిలో నాటకం వేసిన ఏఎన్ఆర్ విజయవాడ రైలు కోసం తెనాలి రైల్వేస్టేషన్‌లో ఎదురుచూస్తున్నారు. ఏఎన్ఆర్ ముందు మరో రైలు ఆగింది. ఏసీ బోగీలో ఉన్న ఘంటసాల బలరామయ్య ఏఎన్ఆర్ చూసి ఈ అబ్బాయి చాలా బాగున్నాడు అనుకుని సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. ఏఎన్ఆర్ అంగీకరించడంతో చిరునామా తీసుకున్నారు. మూడురోజుల తరువాత బలరామయ్య ఏఎన్ఆర్ ఇంటికి వెళ్ళి వారి అన్నయ్య రామబ్రహ్మంతో మాట్లాడారు. నేను తీయబోతున్న శ్రీ సీతారామ జననం చిత్రంలో మీ 3వ పేజీ తరువాయి...


తమ్ముడికి శ్రీరాముడు లేదా లక్ష్మణుని పాత్రను ఇద్దామనుకుంటున్నాను అన్నారు. చివరకు అందరి సలహాపై మద్రాసు పంపారు. 1944 మే 7 వ తేదీన దుక్కిపాటి వారు ఏఎన్ఆర్ను మద్రాసుకు తీసుకుని వెళ్లారు. ఆ చిత్రంలో రాముడుగా ఏఎన్ఆర్ నటించారు. ఈ సమయంలో గాన గంధర్వుడు ఘంటసాల ఏఎన్ఆర్ గదిలోనే కొంతకాలం ఉన్నారు. 1944 డిసెంబర్ 1న ఈ చిత్రం విడుదలైంది. ఏఎన్ఆర్ నటించిన 'బాలరాజు' చిత్రం విజయవాడలో 1948 ఫిబ్రవరి 26న రిలీజై రోజుకు మూడు ఆటలతో 428 రోజులు ప్రదర్శించబడింది. ఈ చిత్రంలా ఆనాడు ఏ చిత్రం ప్రదర్శించబడలేదు. పైగా ఈ చిత్రం వసూలు చేసిన కలెక్షన్స్ ఆనాడు ఏ చిత్రం వసూలు చేయలేదు. తెనాలిలో నాటక ప్రదర్శనకు వెళ్ళినప్పుడే తనకు సినిమాలో నటించే అవకాశం వచ్చిందని ఏఎన్ఆర్ చాలాసార్లు చెప్పారు. ఏఎన్ఆర్ వివాహం అన్నపూర్ణతో 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వీరి కుమారులు వెంకట్ అక్కినేని నిర్మాతగాను, నాగర్జున అక్కినేని హీరోగా స్థిరపడ్డారు. కుమార్తెల పేర్లు శ్రీమతి సత్యవతి, శ్రీమతి నాగ సుశీల, శ్రీమతి నాగ సరోజ.

దేవదాసు అంటేనే ఏఎన్ఆర్

ప్రముఖ బెంగాలీ రచయత శరత్ చంద్ర తన 16వ ఏట 'దేవదాసు' అనే నవలను రచించాడు. ఆ నవల ఆధారంగా ప్రముఖ దర్శకుడు వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో ఏఎన్నార్, సావిత్రి హీరో, హీరోయిన్లుగా ఈ సినిమా తెరకెక్కింది. 'దేవదాసు' సినిమా 1953 జూన్ 26న18 కేంద్రాల్లో 100 రోజులు పూర్తి చేసుకుంది. తాగుబోతు దేవదాసు పాత్రకు అక్కినేని నాగేశ్వరావు 100 శాతం న్యాయం చేసారు. అంతేకాదు దేవదాసు అంటే ఏఎన్నార్, ఏఎన్నార్ అంటే దేవదాసు అనేంతగా ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసారు. 'దేవదాసు'తో తాగుబోతు పాత్రలకు ఏఎన్ఆర్ పెటెంట్ హక్కులు పొందినట్లు చెరగని ముద్ర వేశారు. కళాతపస్వి కె. విశ్వనాథ్ ప్రతిభను మొట్టమొదట గుర్తించిన ఏఎన్ఆర్ ఆయన నటించిన ఆత్మగౌరవం చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశమిచ్చి ప్రోత్సహించారు.

పరుగులు తీసిన సినీ పయనం

ఏఎన్ఆర్ 43వ చిత్రం 'రోజులు మారాయి'. 1955 ఏప్రిల్ 14న రిలీజైన ఈ చిత్రం 17 కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకుంది. తెలుగులో నృత్యాలు చేసిన తొలి హీరో ఆయనే. ద్విపాత్రాభినయం చేసిన హీరో కూడా ఏఎన్ఆరే. తెలుగు చలనచిత్ర రంగంలో ఏఎన్ఆర్ మొదటిసారిగా ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పణలో విజయచాముండేశ్వరి పిక్చర్స్ (సావిత్రి స్వంత సంస్థ) వారి 'నవరాత్రి' చిత్రంలో తొమ్మిది పాత్రలను పోషించి మెప్పించారు. ఈ చిత్రంలో కోపిష్టి గోపన్న, పల్లెటూరు రైతు శాంతన్న, కుష్టు రోగి సుందరామయ్య, భాగవతారు శ్రీనివాస్లు, పోలీస్ ఆఫీసర్, నవ ప్రేమికుడు వేణు, డాక్టర్ కరుణాకర్, దేవదాసు, ఆనందరావు ఇలా ఇందులో తొమ్మిది పాత్రలు



పోషించిన ఏకైక తెలుగు నటుడు అక్కినేని నాగేశ్వరావు. 'నవరాత్రి' చిత్రం 1966 ఏప్రిల్ 22న రిలీజైంది. అన్నపూర్ణ పిక్చర్స్వారు నిర్మించిన 'ఇద్దరు మిత్రులు' చిత్రంలో మొదటిసారిగా ద్విపాత్రాభినయం చేశారు. ఈ చిత్రం 1961 డిసెంబర్ 29న రిలీజై రజతోత్సవం (175 రోజులు) జరుపుకొన్నది. ఏఎన్ఆర్ నటించిన దసరాబుల్లోడు 1971 జనవరి 13న 25 కేంద్రాలలో విడుదలై 100 రోజులు నడిచి బ్లాక్ బస్టర్ అయింది. రూ. 14 లక్షలతో తీసిన దసరాబుల్లోడు కనకవర్షం కురిపించింది. ఒకవైపు వేరే బ్యానర్లో దరసరాబుల్లోడు నిర్మాణంలో ఉండగానే ఆ విషయం తెలుసుకున్న నిర్మాత డి. రామానాయుడు ఏఎన్ఆర్, వాణిశ్రీలతో ప్రేమ్నగర్ ప్రారంభించారు. రూ. 15 లక్షలు ఖర్చు పెట్టి భారీ సెట్టింగులతో ప్రేమ్నగర్ను నిర్మించారు. 19771 జనవరి 22న విడుదలైన కనకవర్షం కురిపించింది. ఈ రెండు చిత్రాలు సూపర్హిట్ అయిన 1971 ఏఎన్ఆర్కు లక్కీ సంవత్సరమైంది. ఆ తరువాత ఏఎన్ఆర్కు హార్ట్ ఆపరేషన్ జరిగింది. కొంతకాలం ఆయన విశ్రాంతి తీసుకున్నారు. 1975లో ప్రేమ్నగర్ రెండోసారి రిలీజ్ అయి 50 రోజులు ఆగడటం విశేషం. దక్షిణ భారత దేశంలో చలన చిత్ర రంగంలో మొదటగా గ్రామ ఫోన్ రికార్డుల అమ్మకంలో 'గోల్డన్ డిస్క్' పొందిన ఘనత అక్కినేని నటించిన 'ప్రేమాభిషేకం' చిత్రానికి మాత్రమే దక్కింది. సినిమా విడుదల కాకుండానే 30 వేల గ్రామఫోన్ రికార్డులు, క్యాసెట్లు అమ్ముడు పోవడం అనేది దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమలో ఎప్పుడు జరగలేదు. ఈ రికార్డు కేవలం అక్కినేని నాగేశ్వరావు నటించిన 200వ చిత్రం 'మేఘసందేశం'కు దక్కింది.

'సీతారామ జననం' చిత్రంతో మొదలు పెడితే కీలుగుఱ్ఱం, బాలరాజు అనే సినిమాలతో స్టార్ డమ్ సాధించారు. ఇక అప్పటినుంచి ఆయనకు తిరుగే లేకుండా పోయింది. 'మాయాబజార్', 'చెంచులక్ష్మీ', 'భూకైలాస్', 'శ్రీకృష్ణార్జునయుద్ధం', 'బాలరాజు', 'రోజులు మారాయి', 'నమ్మినబంటు', 'మిసమ్మ', 'గుండమ్మకథ', 'సంసారం', 'బ్రతుకు తెరువు', 'ఆరాధన', 'దొంగ రాముడు', 'డాక్టర్ చక్రవర్తి', 'అర్ధాంగి', 'మాంగల్యబలం', 'ఇల్లరికం', 'శాంతి నివాసం', 'వెలుగు నీడలు', 'దసరా బుల్లోడు', 'భార్యాభర్తలు', 'ధర్మదాత', 'బాటసారి', 'దేవదాసు', 'ప్రేమనగర్', 'ప్రేమాభిషేకం', 'మేఘసందేశం', 'సీతారామయ్య గారి మనమరాలు' శ్రీరామరాజ్యం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరపురాని చిత్రాలలో మరెన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నెలకొల్పి, తనకెంతో ఇచ్చిన సినీ కళామతల్లి రుణం తీర్చుకున్నారాయన. తుదిశ్వాస వరకూ నటిస్తూనే ఉండాలనే తన కోరికను నెరవేర్చుకున్నారు ఏఎన్ఆర్. మరికొద్ది రోజుల్లో కాలధర్మం చెందుతారనగా 'మనం' అనే సినిమాలో ఆయన కొడుకు, మనుమళ్ళతో కలిసి నటించారు. తనయుడు నాగార్జున, మనవళ్లు నాగ చైతన్య, అఖిల్తో కలిసి తెరపంచుకుని, తను నటించిన చివరి చిత్రంగా 'మనం' రూపంలో అక్కినేని కుటుంబానికి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఓ మధురమైన జ్ఞాపకాన్ని మిగిల్చి వెళ్లారు.



సదీర్ఘ సినీ జీవితం.

ఆయన సినిమా జీవితం మరణించేంతవరకు కొనసాగుతూనే ఉన్నది. దాదాపు డెబ్బై ఏళ్ల పైబడిన సినిమా జీవితాన్ని అనుభవించిన ఏకైక నటుడు బహుశా భారత సినిమారంగంలో ఒక్క ఏఎన్ఆర్ మాత్రమే కావచ్చు. ఆయన తరువాత డజన్లకొద్దీ హీరోలు వచ్చారు. ఆయన ముందే నిష్క్రమించారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసినపుడు అక్కినేనిని కూడా ఆహ్వానించా రని, అయితే రాజకీయాలు తన ఒంటికి సరిపడవని తిరస్కరించారని అంటారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ ఇద్దరి మధ్య అపుడపుడు కొన్ని విభేదాలు వచ్చినప్పటికీ వాటిని పెద్దవి కాకుండా జాగ్రత్త వహించారు. ఇద్దరు అగ్రనటులు కలిసి పద్నాలుగు చిత్రాలలో నటించారు. ఇది కూడా ఒక రికార్డే. తన ఎన్నెన్నో సాంస్కృతిక సంస్థలతో ఆయనకు అనుబంధం ఉన్నది. నెలకు పదిసార్లైనా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి, త్యాగరాయగానసభల్లో జరిగే కార్యక్రమాలకు హాజరయ్యేవారు. సాహిత్యసభలకు కూడా హాజరై ఉపన్యసించేవారు. ఆయన అద్భుతమైన వక్త. చదివింది ఐదో తరగతి అయినా తెలుగు, ఆంగ్ల భాషల మీద మంచి పట్టును సాధించారు. ఆంగ్లంలో కూడా అనర్గళంగా ప్రసంగించేవారు. ఆయనది ముత్యాల వంటి చేతిరాత. ఏఎన్ఆర్కు అభిమానసంఘాలు ఎక్కువే. ఆయన రాజ్యసభ సభ్యత్వాన్ని ఇస్తామని కొన్ని పార్టీలు ఊరించి ఊరించి చివరకు నిరాశలో ముంచినట్లు మిత్రులు చెబుతారు.

1960ల వరకు దక్షిణభారతదేశ సినిమారంగానికి పట్టుగొమ్మగా నిలిచిన మద్రాసును విడిచిపెట్టి హైద్రాబాద్లో నివాసాన్ని ఏర్పరచుకుని, తనతో సినిమాలు తీయాలంటే హైదరాబాద్ వచ్చి తియ్యాలని నిర్మాతలను కోరారు. ఏఎన్ఆర్ను వదులుకోలేని రామానాయుడు, విబి రాజేంద్రప్రసాద్, ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్, లాంటి నిర్మాతలు హైద్రాబాద్లోనే అక్కినేనితో సినిమాలు తీశారు. ఆయన హైదరాబాద్ తరలిన వేళావిశేషం ఏమిటోకానీ, సినిమారంగం మొత్తం హైదరాబాద్లోనే స్థిరపడింది. జలగం వెంగలరావు, చెన్నారెడ్డి, బ్రహ్మానందరెడ్డి లాంటి ముఖ్యమంత్రుల ప్రోత్సాహంతో బంజారాహిల్స్ లాంటి ఎత్తైన ప్రదేశంలో ఎంతో శ్రమకోర్చి అన్నపూర్ణ స్టూడియోస్ను నిర్మించారు. ఏఎన్ఆర్ 1975 ఆగష్టు 13న హైదరాబాద్లో అన్నపూర్ణ స్టూడియోస్కు శంకుస్థాపన చేసి 1976 జనవరి 14న ప్రారంభించారు.

అన్నపూర్ణ స్టూడియోలో షూటింగ్ జరుపుకున్న తొలి సినిమా సురేష్ మూవీస్ వారి సెక్రటరీ.

ఉత్తమాభిరుచి కలిగిన నిర్మాతగా మరోప్రపంచం, సుడిగుండాలు వంటి కళాత్మక సినిమాలను నిర్మించారు. వాటిలో నష్టపోవడంతో ఆ తరువాత మామూలు సినిమాలను నిర్మించారు. అరవై ఏళ్ల వయసులో అక్కినేని తన సరసన ఇరవై ఏళ్ళు కూడా లేని శ్రీదేవితో నిర్మించిన ప్రేమాభిషేకం సినిమా కనకవర్షాన్ని కురిపించడమే కాక ఏడాదిపాటు ప్రదర్శించబడింది. కొన్ని చోట్ల అయిదు వందల రోజులు కూడా ఆడింది. 1970 తరువాత అక్కినేనితో సుజాత, జయసుధ, జయప్రద, శ్రీదేవి జంటలుగా నటించారు. వీరిమధ్య ఎంతో వయోభేదం ఉన్నప్పటికీ, అక్కినేని నటనావైభవం కారణంగా ఆ తేడాలను ప్రేక్షకులు పట్టించుకోలేదు. అన్ని చిత్రాలు విజయపథంలో నడిచాయి. ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు అక్కినేనితో సుమారు ఇరవై ఎనిమిది సినిమాలకు పనిచేశారు. అప్పట్లో అక్కినేని, ఆత్రేయ, కెవి మహదేవన్, ఘంటసాల కాంబినేషన్ ఒక చరిత్ర సృష్టించింది. ఆదుర్తి సుబ్బారావు, వి మధుసూదన రావు, ప్రత్యగాత్మ, విబి రాజేంద్ర ప్రసాద్ అక్కినేనితో ఎక్కువగా సినిమాలను చేశారు. ఆయనకంటూ కొన్ని మాత్ర సంస్థలు ఉండేవి. అక్కినేని కాల్షీట్స్ కోసం ఎన్నాళ్లయినా ఎదురు చూసేవారు. అక్కినేని-వాణిశ్రీ ల జంట ప్రేక్షకులను మత్తులో ముంచెత్తింది కొంతకాలం. ప్రేమ్నగర్, దసరాబుల్లోడు, బంగారుబాబు, పవిత్రబంధం, విచిత్రబంధం సినిమాలు రికార్డులను తిరగరాశాయి. అలాగే అక్కినేని సావిత్రిల జంట కూడా ప్రేక్షకులకు కన్నుల పంటగా వర్ధిల్లింది. వారి కాంబినేషన్తో వచ్చిన మంచి మనసులు, మూగ మనసులు, సుమంగళి, ఆరాధన, డాక్టర్ చక్రవర్తి, మాంగల్యబలం మొదలైన సినిమాలు అవధులులేని ప్రజాదరణను పొందాయి. అక్కినేని హీరోగా జమున, కృష్ణకుమారి, అంజలి, జయలలిత ఇత్యాది హీరోయిన్ల కాంబినేషన్లో వచ్చిన అనేక సినిమాలు సూపర్ హిట్లు సాధించాయి. ఏఎన్ఆర్ అన్ని భాషల్లో నటించిన చిత్రాలు 266 కాగా తెలుగులో 254 చిత్రాల్లో నటించారు. ఆయన 100వ చిత్రం గుండమ్మకథ కాగా, 200వ చిత్రం మేఘసందేశం. తమిళంలో ఆయన 11 చిత్రాలను, హిందీలో ఒకే ఒక్క చిత్రం సువర్ణ సుందరి నటించారు. ఆయన దాదాపు 76 మంది హీరోయిన్లతో నటించారు. తనకు విద్యాగంధం అబ్బలేదనే బాధతో ఏఎన్ఆర్ గుడివాడ కళాశాలకు భారీ మొత్తంలో ధనాన్ని విరాళంగా ఇచ్చారు.

మిగతా 4వ పేజీలో...



సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

www.suryaa.com



సెంటర్ను హైడ్రా కూల్చడం కాక రేపుతోంది. నాగార్జున అక్రమట్టడం కూల్చుడు తర్వాత నెక్ట్స్ టార్గెట్ ఏ హీరో అన్నదానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. చాలా మంది సినీ హీరోలకు అక్రమ కట్టడాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

నిజానికి... ఇప్పుడు హైడ్రా.. ఈ పేరు వింటే భూకబ్జాదారులు వణికిపోతు న్నారు.. అక్రమార్కుల గుండెల్లో గుబులు రేపుతోంది హైడ్రా. సినీ సెలబ్రెటీ లను సైతం వదలకుండా కూల్చుడే పనిగా చెలరేగిపోతోంది.

బాలకృష్ణ తనను మీటింగ్ కు ఎవరు ఆహ్వానించలేదని వాళ్లు భూములు పంచుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అప్పుడు బాలయ్య చెప్పిందే నిజమైందని చర్చ వాళ్లంతా కలిసింది చర్చలు జరుపుతుంది వాళ్ళ వ్యాపారాల కోసమే నంటూ ఆయన ఆరోపించారు. ఇక తాజాగా బాలకృష్ణ వ్యాఖ్యలను ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో ముడిపెట్టి కొందరు సోషల్ మీడి యాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అప్పుడు బాలకృష్ణ చెప్పిందే నిజ మైందని వ్యాఖ్యలు చేస్తున్నారు. బాలకృష్ణ



**నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత పైన ప్రస్తుతం వివాదం కొనసాగుతూనే ఉంది. ఇదే సమయంలో గతంలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నాగార్జున ఎన్‌కన్వెన్షన్ కూల్చివేత వేళ పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భూములు పంచుకోవడం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం టాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులందరూ కలిసారని, అప్పట్లో సీఎం కేసీఆర్ తో చర్చలు జరిపిన సమయంలో బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారు. లాక్ డౌన్ సమయంలో టాలీవుడ్ లో కొన్ని సమస్యల పరిష్కారం కోసం కార్మికుల సంక్షేమం కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వంతో చిరంజీవి, నాగా ర్జునతో సహా సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు చర్చలు జరిపారు. అప్పుడు బాలకృష్ణను ఎవరు ఆహ్వానించలేదు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాలకృష్ణ తనను మీటింగ్ కు ఎవరు ఆహ్వానించలేదని వాళ్లు భూములు పంచుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అప్పుడు బాలయ్య చెప్పిందే నిజమైందని చర్చ వాళ్లంతా కలిసింది చర్చలు జరుపుతుంది వాళ్ళ వ్యాపారాల కోసమేనంటూ ఆయన ఆరోపించారు. ఇక తాజాగా బాలకృష్ణ వ్యాఖ్యలను ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో ముడిపెట్టి కొందరు సోషల్ మీడి యాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అప్పుడు బాలకృష్ణ చెప్పిందే నిజ మైందని వ్యాఖ్యలు చేస్తున్నారు. బాలకృష్ణ నాగార్జున మధ్య అభిప్రాయ భేదాలు ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తుంది. తెలంగాణలో రచ్చగా మారిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత బాలయ్య వీడియోని చూసిన చాలామంది ఇది వాస్తవమేనని చెబుతున్నారు. బాలకృష్ణ అప్పుడే సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు చేసినటువంటి రియల్ దందాల పైన మాట్లాడారని, ఇప్పుడు అవన్నీ హైడ్రా చొరవతో బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు.**

తప్పదని హైడ్రా అధికారులు ఆఫ్ ది రికార్డు చెబు తున్నారు. ఈ క్రమంలో సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ చెరువు ఆక్రమిత నిర్మాణం పేరుతో కూల్చివయడం చర్చాంశనీయంగా మారింది. ఈ కూల్చివేత ఘటన నిజంగా గత కొద్ది రోజులుగా సాగుతున్న కూల్చివేతల్లో భాగమా, లేక తమ ప్రభుత్వం పట్ల సినీ పెద్దలు చూపుతున్న నిర్లక్ష్య ధోరణికి ఓ హెచ్చరికా అన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వం స్టైల్లో చెప్పాలంటే ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు ఎలాగో, లోకల్ గా అంటే తెలంగాణ పరిధిలో హైడ్రా కూడా ఓ రాజకీయ ఆయుధంగా మారిందా అన్న కోణం లోను చర్చ సాగుతోంది. ఓ రకంగా చెప్పాలంటే సినీ నటుడు నాగార్జున సినీ రంగంలో చిన్న స్థాయి వ్యక్తి కాదు. తెలుగు చిత్ర పరిశ్రమకు రెండు కళ్లుగా భావించే ఇద్దరిలో ఒకరయిన అక్కినేని నాగేశ్వరరావు కుమారుడు. తర్వాతి తరంలో నలుగురు అగ్రనటులు ఉంటే అందులో ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల హీరో. అన్నపూర్ణ స్టూడియో అధినేత. ఓ సక్సెస్ ఫుల్ నిర్మాత. బిజినెస్ మ్యాన్ ఇలా సినీ రంగంలో ప్రముఖ స్థానం నాగార్జునది. అలాంటి వ్యక్తి నిర్మాణాన్ని కూల్చి వేయడం అంటే చిన్న విషయమేని కాదు. ప్రభుత్వ పెద్దల సూచన లేకుండా హైడ్రా ఈ చర్యకు దిగే పరిస్థితి లేదన్న వాదన ఉంది.

ఇదే నిజమైతే మరి కొద్ది మంది సినీ ప్రముఖులకు ఈ హెచ్చరిక సెగ తలనుందా అన్న ఆందోళనలో సినీవర్గాలు ఉన్నాయి. అయితే ఇది ఎంతవరకు వెళుతుందో తెలియాలంటే కొంత కాలం వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా హైడ్రా నిర్ణయాలు మాత్రం సర్వత్రా సంచలనం కలిగిస్తున్నాయి. హైకోర్టు నుండి స్టే వచ్చేలోపే అలాంటి టైం ఇవ్వకుండా ఎన్ కన్వెన్షన్ కూల్చివేయడం ఇప్పుడు ఆసక్తి కలిగిస్తుంది. తెల్ల వారు జామునే ఈ ఆపరేషన్ స్టార్ట్ చేయ దంతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేందుకు సమయం పట్టింది. ఈలోగానే హైడ్రా అధికారులు నాగార్జునకు చెందిన ఎన్‌కన్వెన్షన్‌ను నేల మట్టం చేశారు. కోర్టు స్టే ఇచ్చినా అక్కడ భవనం మాత్రం లేదు. కూల్చివేసిన భవన వ్యర్థాలు తప్ప. ఇది పోలీస్ మార్కు వ్యూహాత్మక ఆపరేషన్‌గా, ఏవీ రంగనాథ్ తన దైన స్టైల్లో చేసిన ఆపరేషన్‌గా చర్చ సాగుతోంది.



## నెక్ట్స్ కూలేది ఎవరిది..?.. సినీ ఇండస్ట్రీకి హైడ్రా టెన్షన్

హీరో నాగార్జునకు చెందిన ఎన్?కన్వెన్షన్

టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జునకు చెందిన అక్రమ కట్టడాన్ని కూల్చేశారు అధికారులు. హైదరాబాద్ మాదాపూర్‌లో ఎన్? కన్వెన్షన్ సెంటర్ కూల్చుడు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇక నాగార్జున తర్వాత ఏ హీరో అక్రమ కట్టడాన్ని అధికారులు కూల్చబోతున్నారు? అసలు ఏంటీ హైడ్రా? .. అక్రమ నిర్మాణాలు ఎక్కడ చూసినా కనిపిస్తాయి. నిత్యం అక్కడ ఈ దందాలపై ఫిర్యాదులు వస్తూనే ఉంటాయి. ఈ దందాల వెనుక రియల్ ఎస్టేట్ కంపె నీలు.. రాజకీయ నేతలు ఉంటారనే ఆరోపణలు ఎప్పుడూ వినిపిస్తాయి. అందుకే ఇలాంటి దందాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఎక్కడ అక్రమ నిర్మాణం కనపడినా చర్యలు తీసుకుంటోంది. దీనికోసం హైడ్రా వ్యవస్థను పటిష్టం చేసింది. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ. దీనికి సారధిగా ఐజీ రంగనాథ్ వ్యవహా రిస్తున్నారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## నెక్ట్స్ ఎవరు?

మరోవైపు నాగార్జున అక్రమట్టడం కూల్చుడు తర్వాత నెక్ట్స్ టార్గెట్ ఏ హీరో అన్నదానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. చాలా మంది సినీ హీరోలకు అక్రమకట్టడాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్టార్ స్టేటస్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వం అక్రమకట్టడాలన్ని కూల్చుతుండడాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. సినీ హీరో అయినా.. పలుకుబడి ఉన్న రాజకీయ నాయుకుడైనా ఇలానే వ్యవహరించాలని కోరుకుంటున్నారు.

## రచ్చ చేస్తున్న బాలకృష్ణ హాట్ కామెంట్స్

అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా కూల్చివేసిన ఘటన తెలంగాణతో పాటుగా ఏపీలోనూ ఆసక్తికరంగా మారింది. దీనిపైన ప్రస్తుతం పెద్ద వివాదమే నడుస్తుంది. అయితే దీనిపైన స్టే వుందని నాగార్జున చెబుతుంటే అలాంటిదేమీ లేదని కోర్టు ఎటువంటి స్టే ఇవ్వలేదని అందుకే కూల్చేశామని చెబుతున్నారు. హైడ్రా అధికారులు అయితే అది తాము కొనుగోలు చేసిన పక్కా పట్టాభూమి అని దీనిపైన కోర్టులోనే తేల్చుకుంటామని అక్కినేని నాగార్జున కూడా తేల్చిచెప్పారు.

నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత పైన ప్రస్తుతం వివాదం కొనసాగుతూనే ఉంది. ఇదే సమయంలో గతంలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నాగార్జున ఎన్‌కన్వెన్షన్ కూల్చివేత వేళ పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భూములు పంచుకోవడం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం టాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులందరూ కలిసారని, అప్పట్లో సీఎం కేసీఆర్ తో చర్చలు జరిపిన సమయంలో బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారు. లాక్ డౌన్ సమయంలో టాలీవుడ్ లో కొన్ని సమస్యల పరిష్కారం కోసం కార్మికుల సంక్షేమం కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వంతో చిరంజీవి, నాగా ర్జునతో సహా సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు చర్చలు జరిపారు. అప్పుడు బాలకృష్ణను ఎవరు ఆహ్వానించలేదు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన

నాగార్జున మధ్య అభిప్రాయ భేదాలు ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తుంది. తెలంగాణలో రచ్చగా మారిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత బాలయ్య వీడియోని చూసిన చాలామంది ఇది వాస్తవమేనని చెబుతున్నారు. బాలకృష్ణ అప్పుడే సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు చేసినటువంటి రియల్ దందాల పైన మాట్లాడారని, ఇప్పుడు అవన్నీ హైడ్రా చొరవతో బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు.

## ప్లీజ్ పుకార్లు ఆపండి.. నాగార్జున

ఎన్?-కన్వెన్షన్ కూల్చివేతపై నటుడు నాగార్జున మరోసారి స్పందించారు. దీనిపై వస్తున్న వార్తల్లో వాస్తవాల కంటే ఊహాగానాలు ఎక్కువ ఉన్నాయ న్నారు. 'న్యాయస్థానం తీర్పుకు కట్టుబడి ఉంటాను. అప్పటివరకు పుకార్లు, అవాస్తవాలు నమ్మొద్దని ప్రజలను సవినయంగా అభ్యర్థిస్తున్నా' అన్నారు. - కన్వెన్షన్ కు సంబంధించి వస్తున్న వార్తల్లో వాస్తవాల కంటే ఊహాగానాలు ఎక్కువ వినిపిస్తున్నాయని నటుడు అక్కినేని నాగార్జున అసహనం వ్యక్తం చేశారు. కన్వెన్షన్ నిర్మించబడిన భూమి పట్టా డాక్యుమెంటెడ్ భూమి. ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించింది కాదు. తుమ్మిడికుంట చెరువు ఆక్రమణకు గురి కాలేదని 24-02-2014న ఒక ఆర్డర్ Sr 39432011 ద్వారా జడ్జి మెంట్ ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం నిర్మాణం చట్టబద్ధతపై నిర్ణయాధికారం కోసం గౌరవ హైకోర్టుని ఆశ్రయించటం జరిగింది. న్యాయస్థానం తీర్పుకు నేను కట్టుబడి ఉంటాను. అప్పటి వరకు ఊహాగానాలు, ఎలాంటి పుకార్లు, అవాస్తవాలు నమ్మవద్దని నేను మిమ్మల్ని సవినయంగా అభ్యర్థిస్తున్నానంటూ వివరించారు.

- షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.

9949429827





ప్రియా ప్రకాష్ వారియర్ భారతీయ సినీ నటి 1999 సెప్టెంబర్ 11న కేరళ లోని త్రిస్సూరు లో జన్మించింది.
ఈమె తొలి చిత్రం ఓరు అడార్ లవ్ లో భాగంగా నటించిన పాట మాణిక్య మళరయ పూవి యొక్క ఒక భాగం సినిమా ప్రచారంలో భాగంగా విడుదలైంది. అందులో ఈమె పలికించిన హావభావాలకు సోషల్ మీడియాలో ఈమె పేరు మారుమోగిపోయింది
తెలుగులో అనువాద చిత్రం గా లవర్స్ డే విడుదలైంది ఈ సినిమా ద్వార మంచి ఫేరు సంపాదించింది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



సౌత్ హీరోయినే అయినా.. గ్లామర్ విషయంలో నార్త్ బ్యూటీస్‌కు కూడా పోటి ఇచ్చే అందాల భామ మాళవిక మోహనన్. కెరీర్‌లో బిగ్ సక్సెస్‌లు లేకపోయినా.. ఫిలిం సర్కిల్స్‌లో ఈ బ్యూటీ పేరు గట్టిగానే వినిపిస్తుంటుంది. తాజాగా సోషల్ మీడియా వేదిక ఈ కోమలి షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 4 ఆగస్టు 1993న కేరళ రాష్ట్రంలోని కన్నూర్ జిల్లాలోని పయ్యనూర్ లో జన్మించింది వయ్యారి భామ మాళవిక మోహనాన్. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కూతురు ఈ బ్యూటీ. మహారాష్ట్ర రాజధాని ముంబైలో పెరిగింది ఈ ముద్దుగుమ్మ. తన తండ్రిలనే సినిమాటోగ్రాఫర్‌గా లేదా దర్శకురాలిగా అవ్వాలన్న ఆశతో ముంబైలోని విల్సన్ కాలేజీలో మాస్ మీడియాలో డిగ్రీ పూర్తి చేసింది. ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి నటించిన ఫెయిర్‌నెస్ క్రీమ్ కోసం కమర్షియల్ షూట్‌కి ఆమె తన తండ్రితో కలిసి వెళ్లింది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

# ఓటీటీల్లో ఈ వారం 16 సినిమాలు.. చూడాల్సిన వాటిలో ఐదు

**ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ వారం మొత్తంగా 16 వరకు సినిమాలు, వెబ్ సిరీసులు కలిపి రిలీజ్ కానున్నాయి. వాటిలో రెండు తెలుగు సినిమాలతోపాటు ఒకటి హారర్ వెబ్ సిరీస్ స్పెషల్ కానుంది. వీటితోపాటు మొత్తంగా 5 వరకు ఇంట్రెస్టింగ్‌గా చూడాల్సినవి ఉన్నాయి. మళ్లీ కొత్త వీక్ రానే వచ్చింది. ఈ వారం థియేటర్లలో జూనియర్ ఎన్టీఆర్ దేవర భారీ మూవీ కానుంది. ఇక ఓటీటీల్లో అయితే, ఈ వారం అంటే సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు సినిమా, వెబ్ సిరీసులు కలిపి మొత్తంగా 16 వరకు ఓటీటీ స్ట్రీమింగ్ కానున్నాయి.**



## మొత్తంగా 16

ఇలా ఈ వారం సినిమాలు, వెబ్ సిరీసులు కలిపి మొత్తంగా 16 వరకు ఓటీటీ రిలీజ్ కానున్నాయి. వాటిలో సగం వరకు వెబ్ సిరీసులు ఉన్నాయి. ఇక వీటన్నింటిలో తెలుగు సినిమాలు అయిన రాజ్ తరుణ్ తిరగబడరా సామీ, రావు రమేష్ మారుతీనగర్ సుబ్రమణ్యంతోపాటు తెలుగు హారర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐలాండ్ చాలా స్పెషల్ కానున్నాయి.

## చూడాల్సినవి 5

అలాగే, చియాన్ విక్రమ్ తంగలాన్ మూవీ కూడా ఈ వారం మోస్ట్ ఇంట్రెస్టింగ్ సినిమా అవనుంది. ఇక ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో సీజన్ 2 కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇలా పదహారింట్లో మూడు సినిమాలు, ఒక వెబ్ సిరీసు, ఒక రియాలిటీ షోతో మొత్తం ఐదు మాత్రమే చూసేందుకు స్పెషల్ కానున్నాయి.

ఓటీటీ ప్లాట్?ఫామ్?ల్లో గత వారం సినిమాల పండుగే జరిగింది. మిస్టర్ బచ్చన్ (నెట్?ఫ్లిక్స్), ఆయ్ (నెట్?ఫ్లిక్స్), కమిటీ కుర్రోళ్ళు (ఈటీవీ విన్) సహా మరిన్ని ముఖ్యమైన చిత్రాలు స్ట్రీమింగ్?కు వచ్చాయి. ఈ వారం (సెప్టెంబర్ మూడో వారం) ఓటీటీల్లోకి మూడు తెలుగు సినిమాలు అడుగుపెట్టనున్నాయి. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న మారుతీ నగర్ సుబ్రమణ్యంతో పాటు రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఓ మూవీ కూడా స్ట్రీమింగ్?కు రానుంది. మరో చిత్రం డైరెక్ట్‌గా ఓటీటీలోకి అడుగుపెడుతోంది. ఇలా ఈ వారం ఓటీటీల్లోకి రానున్న మూడు తెలుగు చిత్రాలు కొంచెం ఇంపార్టెంట్?.

## మారుతీ నగర్ సుబ్రమణ్యం

మారుతీ నగర్ సుబ్రమణ్యం చిత్రం ఈ శుక్రవారం (సెప్టెంబర్ 20) ఆహా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనుంది. ప్రముఖ నటుడు రావు రమేశ్ టైటిల్ రోల్ చేసిన ఈ చిత్రానికి థియేటర్లలో పాజిటివ్ టాక్ దక్కింది. ఈ ఫ్యామిలీ కామెడీ డ్రామా సినిమా ఆగస్టు 23న థియేటర్లలో విడుదలైంది. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. మారుతీ నగర్ సుబ్రమణ్యం చిత్రంలో ఇంద్రజ, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి కూడా ముఖ్యమైన పాత్రలు చేశారు.

మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాను డైరెక్టర్ లక్ష్మణ్ కార్య తెరకెక్కించారు. పీబీఆర్ సినిమాస్, లోక్?మాత్రే క్రియేషన్స్ బ్యానర్లు నిర్మించాయి. ఉద్యోగం లేదని తల్లీకొడుకులకు అనుకోకుండా బ్యాంక్ ఖాతా ద్వారా రూ.5లక్షలు దక్కడం, వాటిని వారు ఖర్చు చేయడం, ఆ తర్వాత సవాళ్లు ఎదురవడం చట్టూ ఈ మూవీ స్టోరీ సాగుతుంది. మారుతీ నగర్ సుబ్రమణ్యం చిత్రాన్ని సెప్టెంబర్ 20 నుంచి ఆహాలో చూసేయవచ్చు.

## తిరగబడరా సామీ

తిరగబడరా సామీ చిత్రం సెప్టెంబర్ 19వ తేదీన ఆహా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు రానుంది. ఈ యాక్షన్ రొమాంటిక్ డ్రామా చిత్రంలో రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా హీరోహీరోయిన్లుగా నటించారు. రవికుమార్ చౌదరి దర్శకత్వం వహించిన తిరగబడరా సామీ ఆగస్టు 2వ తేదీన థియేటర్లలో రిలీజైంది. ఈ మూవీకి మిక్స్డ్ టాక్ వచ్చింది. ఇప్పుడు ఈ గురువారమే ఆహా ఓటీటీలోకి అడుగుపెట్టేందుకు రెడీ అయింది.

## సోపతులు

సోపతులు చిత్రం నేరుగా ఓటీటీలోకే స్ట్రీమింగ్?కు వచ్చేస్తోంది. సెప్టెంబర్ 19న ఈ రూరల్ కామెడీ డ్రామా మూవీ ఈటీవీ విన్ ఓటీటీలో స్ట్రీమింగ్?కు రానుంది. తెలంగాణ రూరల్ బ్యాక్?డ్రాప్?లో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు దర్శకుడు అనంత్ వర్దన్. భాను ప్రకాశ్, శృజన్, మోహన్ భగత్, అనూష రమేశ్, మణి అయిగుర్ల, అంజయ్య మిల్కూరి ప్రధాన పాత్రలు చేశారు. చిన్ననాటి స్నేహితులు, కరోనా లాక్?డౌన్ వల్ల వారిపై పడిన ప్రభావం, ఎలాంటి పరిస్థితులు ఎ ద ు ర్కొ న్నా ర న్న విషయాలపై ఈ చిత్రం రూపొందింది.

‘ది మిస్టరీ మోక్ష ఐల్యాండ్’ అనే తెలుగు వెబ్ సిరీస్ కూడా ఇదే వారం స్ట్రీమింగ్?కు రానుంది. సెప్టెంబర్ 20వ తేదీన డిస్నీం హాట్?స్టార్ ఓటీటీలో ఈ సిరీస్ అడుగుపెట్టనుంది. అనీశ్ కురువిళ్ల దర్శకత్వం వహించిన ఈ సిరీస్?లో తేజస్వి మదివాడ, నందు, పావని రెడ్డి, అషుతోష్ రానా లీడ్ రోల్స్ చేశారు.

## నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ

కలినరీక క్లాస్ వార్స్ (కొరియన్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 17
ది క్వీన్ ఆఫ్ విలన్స్ (జపనీస్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 19
హిజ్ త్రీ డాటర్స్ (ఇంగ్లీష్ సినిమా)- సెప్టెంబర్ 20
తంగలాన్ (తెలుగు డబ్బింగ్ తమిళ సినిమా)- సెప్టెంబర్ 20
ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో సీజన్ 2 (హిందీ రియాలిటీ షో)- సెప్టెంబర్ 21

## డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఓటీటీ


అన్‌ప్రీజన్డ్ సీజన్ 2 (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 16
అగాథా: హౌజ్ ఆఫ్ హార్క్‌నెస్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 18
ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐలాండ్ (తెలుగు వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 20
తలైవెట్టీయామాపాళ్యం (తమిళ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 20
ది జడ్జ్ ఫ్రమ్ హెల్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 21

## ఆహా ఓటీటీ

హై ఆన్ కాదల్ (తమిళ చిత్రం)- సెప్టెంబర్ 16
తిరగబడరా సామీ (తెలుగు సినిమా)- సెప్టెంబర్ 19
మారుతీనగర్ సుబ్రమణ్యం (తెలుగు మూవీ)- సెప్టెంబర్ 20

## జియో సినిమా ఓటీటీ

జో తేరా హై వో మేరా హై (హిందీ సినిమా)- సెప్టెంబర్ 20
ది పెంగ్విన్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 20
ఏ వెరీ రాయల్ స్కాండల్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- అమెజాన్ ప్రైమ్ ఓటీటీ- సెప్టెంబర్ 19



సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



టాలీవుడ్‌లో చిన్న సినిమాగా రిలీజై పెద్ద విజయాన్ని సాధించిన మత్తు వదలరా మూవీకి సీక్వెల్ వచ్చింది. మత్తు వదలరా 2 పేరుతో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 13న విడుదలయింది. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించింది. కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన మత్తు వదలరా 2 మూవీలో ఫరియా అబ్దుల్లా ఓ స్పెషల్ ఏజెంట్ క్యారెక్టర్‌లో కనిపించింది. ఈ సీక్వెల్‌లో గన్స్‌తో కొన్ని స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు చేసి ప్రేక్షకులను మెప్పించింది. మత్తు వదలరా 2 కోసం లిరిసిస్ట్‌గా మారింది ఫరియా అబ్దుల్లా. సినిమాలోని ఓ పాటను రాయడమే కాకుండా స్వయంగా తానే ఈ పాటను పాడింది. అంతే కాకుండా ఈ పాటు కొరియోగ్రఫీ కూడా ఫరియా అబ్దుల్లానే అందించడం గమనార్హం. ప్రభాస్ కల్కిలో చిన్న రోల్ చేయడం ఆనందంగా ఉందని ఫరియా అబ్దుల్లా అన్నది. ప్రభాస్ సినిమాలో ఫుల్ లెంగ్త్ రోల్ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు మత్తువదలరా 2 ప్రమోషన్స్‌లో ఈ భామ తెలిపింది. మత్తు వదలరా 2లో కీరవాణి తనయుడు శ్రీసింహా హీరోగా నటించాడు. సత్య, సునీల్, వెన్నెలకిషోర్ కీలక పాత్రల్లో నటించారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

# ప్రియాంక ఖోల్గ్‌డే





సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



సినిమా హీరోయిన్స్ ను బీట్ చేసేలా.. తమ అందాలతో కట్టిపడేస్తున్నారు సీరియల్ నటీమణులు. సీరియల్స్ లో అమ్మగా అత్తగా నటించిన యాక్ట్రెస్ కూడా బయట తమ అందాలతో దుమ్మురేపుతున్నారు. టీవీ సీరియల్స్ లో ప్రేక్షకులను మెప్పిస్తున్న సీరియల్స్ లో బ్రహ్మముడి ఒకటి. ఈ సీరియల్ అంటే ఆడవాళ్లకు పిచ్చి అనే చెప్పాలి. చాలా మంది సీరియల్స్ నుంచి సినిమాల్లో అవకాశాలు అందుకున్నారు. చాలా మంది సీరియల్ నటీమణులు హీరోయిన్స్ కు సరిసమానంగా క్రేజ్‌ను.. ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంటున్నారు. సినిమా హీరోయిన్స్ ను బీట్ చేసేలా.. తమ అందాలతో కట్టిపడేస్తున్నారు సీరియల్ నటీమణులు. సీరియల్స్ లో అమ్మగా అత్తగా నటించిన యాక్ట్రెస్ కూడా బయట తమ అందాలతో దుమ్మురేపుతున్నారు. టీవీ సీరియల్స్ లో ప్రేక్షకులను మెప్పిస్తున్న సీరియల్స్ లో బ్రహ్మముడి ఒకటి. ఈ సీరియల్ అంటే ఆడవాళ్లకు పిచ్చి అనే చెప్పాలి. ఈ సీరియల్ వస్తుందంటే చాలు టీవీలకు అతుక్కు పోతారు. ఈ సీరియల్స్ లో ప్రతిఒక్క క్యారెక్టర్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సీరియల్ లో రుద్రాణిగా నటించిన నటి షర్మిత గౌడ అందరిని ఆకట్టుకున్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024





తెలుగులో తొలి సినిమాతోనే ప్రేక్షకుల మనసు దోచిన కథానాయిక కృతిశెట్టి. ఇప్పటి వరకు తెలుగు, తమిళ చిత్రాలతో అలరించిన ఆమె ఇప్పుడు మలయాళ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. టొవినో థామస్‌తో కలిసి 'అజయంతే రండం మోషణం' అనే చిత్రంలో నటించారు.

ఇక తాజాగా టాలీవుడ్‌లో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై వచ్చిన లైంగిక ఆరోపణలతో ఇండస్ట్రీలో ఈ అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ సాగుతోంది. జానీ మాస్టర్ వ్యవహారంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ అంశంపై నటి కృతి శెట్టి స్పందించింది. సినీ రంగంలో జరుగుతోన్న పరిమాణాలపై కృతిశెట్టి ఆందోళన వ్యక్తం చేసింది. సినిమా ఇండస్ట్రీలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరమన్న కృతిశెట్టి.. బాధితులు అనుభవించిన మానసిక క్షోభను తలచుకుంటే భయమేస్తోందని చెప్పుకొచ్చింది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024





ఎప్పటికప్పుడు సరికొత్తగా బోల్డ్ లుక్స్ షేర్ చేస్తూ రెచ్చిపోతున్నారు నేటితరం హీరోయిన్స్. ఈ క్రమంలోనే తాజా రెచ్చిపోయింది ఈ యంగ్ హీరోయిన్. సోషల్ మీడియా అందాల ఆరబోతకు పోటీ పెరుగుతూ వస్తోంది. నేటితరం హీరోయిన్స్ ఎప్పటికప్పుడు సరికొత్తగా బోల్డ్ లుక్స్ షేర్ చేస్తూ రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలోనే ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్.. తాజాగా షేర్ చేసిన కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. యమ స్మార్ట్‌గా తన ఒంపుసొంపులు కెమెరా ముందు పెట్టేసింది నభా నటేష్. సరికొత్తగా హాట్ యాంగిల్స్‌తో కుర్రకారులో సెగలు పుట్టించింది. దీంతో ఈ ఫొటోస్ చూసి పిచ్చెక్కిపోతోంది కుర్రకారు. నభాపై రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

www. suryaa.com

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024





# డబుల్? షాక్?...!

## బిగ్‌బాస్ హౌస్ నుంచి ప్రేరణ ఔట్
## ఆ విషాద వార్త చెబుతారా?

బిగ్‌బాస్ హౌస్‌లో రెండో వారం జరిగిన ఎలిమినేషన్ ఆడియన్స్‌కి పెద్ద షాకే ఇచ్చింది. స్ట్రాంగ్ కంటెస్టెంట్ అయిన శేఖర్ బాషాన ఇంటికి పంపేశారు నాగార్జున. అయితే హౌస్ నుంచి ఎవరూ పంపేయలేదని తానే వచ్చేసినట్లు శేఖర్ బాషా ఇప్పటికే చెప్పాడు. ఇక తాజాగా హౌస్ నుంచి మరో కంటెస్టెంట్ కూడా ఇలాగే వచ్చేయబోతుందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సీరియల్ నటి ప్రేరణ కంభం ఇంట్లో తాజాగా విషాదం నెలకొంది. దీంతో ఆమె హౌస్ నుంచి వచ్చేయొచ్చని టాక్ నడుస్తోంది.



### బిగ్‌బాస్ హౌస్ నుంచి ప్రేరణ ఔట్.. ఆ విషాద వార్త చెబుతారా?

బిగ్‌బాస్ సీజన్ 8 మొదలై అప్పుడే 15 రోజులు దాటిపోయింది. మొత్తం 14 మంది కంటెస్టెంట్లు హౌస్‌లోకి వెళ్లగా అందులో ఇద్దరు ఇప్పటికే ఎలిమినేట్ అయ్యారు. మొదటి వారం బేబక్క ఔట్ కాగా గత వారం శేఖర్ బాషా ఎలిమినేట్ అయ్యాడు. ముఖ్యంగా శేఖర్ బాషా ఎలిమినేషన్‌పై ఆడియన్స్‌లో పెద్ద చర్చే నడించింది. ఎందుకంటే ఓటింగ్ ప్రకారం కాకుండా కంటెస్టెంట్ల ద్వారా శేఖర్‌ను ఎలిమినేట్ చేశారు నాగార్జున. తనకి బిడ్డ పుట్టడంతో హౌస్ నుంచి బయటికి పంపాలంటూ శేఖర్ బాషా రిక్వెస్ట్ చేయడంతోనే ఎలిమినేట్ చేశారనేది అందరికీ తెలిసిన విషయమే. దీనిపై శేఖర్ కూడా బయటికొచ్చాక క్లారిటీ ఇచ్చాడు. ఇక తాజాగా హౌస్ నుంచి మరో క్యాండెట్ కూడా ఇలా బయటికి రాబోతుందంటూ వార్తలు వస్తున్నాయి. మరి ఇందులో నిజమెంత? ఆ క్యాండెట్ ఎవరనేది చూద్దాం.

### ప్రేరణ ఇంట్లో విషాదం

బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న కంటెస్టెంట్ ప్రేరణ ఇంట్లో తాజాగా విషాదం నెలకొంది. ప్రేరణ భర్త శ్రీపద్ వాళ్ల అమ్మమ్మ తాజాగా కన్నుమూశారు. మరి ఈ వార్త ప్రేరణకి బిగ్‌బాస్ చెబుతాడా? చెప్తే ఆమె ఎలా రియాక్ట్ అవుతుంది? హౌస్‌లో ఉంటానం టుందా లేదా అనేది డౌటే. అయితే ఈ విషాద వార్తను ఒకవేళ ప్రేరణకి చెప్పినా అది ఆడియన్స్‌కి చూపించే అవకాశం లేదట. అందుకే కేవలం ప్రేరణకి మాత్రమే ఈ విషయం చెప్పే అవకాశం ఉంది. కానీ దాదాపు ఆమెను బయటికి పంపడం మాత్రం కష్టమే. ఎందుకంటే ఇప్పటికే శేఖర్ బాషాను ఇలా పంపడం ద్వారా బిగ్‌బాస్‌పై ఆడియన్స్ ఫైర్ అవుతున్నారు. అందులోనూ ఇప్పుడిప్పుడే హౌస్‌లో ప్రేరణ కూడా వాయిస్ రెయిజ్ చేస్తుంది. మొన్న నామినేషన్లలో నబీల్, విష్ణుప్రియలతో ప్రేరణకి గట్టిగానే డైలాగ్ వార్ నడించింది. అలానే నిన్నటి ఎపిసోడ్‌లో మణికంఠతో కూడా ప్రేరణకి వాదన జరిగింది. ఇక లేటెస్ట్‌గా వదిలిన ప్రోమోలో కూడా మణికంఠ, విష్ణుప్రియలతో ప్రేరణ గొడవపడింది. ఇలా వర్కవుట్ అయ్యే విషయాలు జరిగేటప్పుడు బిగ్‌బాస్ బయటికి పంపడం అన్న సమస్యే లేదు.

---

# విష్ణు ఏడుస్తున్నది

## అడుక్కునేవాళ్లకు వేసినట్లు వేసింది

## ఎవరికైనా ఆకలేగా అంటూ ఏడ్చేసిన విష్ణుప్రియ



బిగ్ బాస్ తెలుగు 8లో విష్ణుప్రియ ఫుడ్ విషయంలో కన్నీళ్లు పెట్టుకుంటూ ఏడ్చేసింది. ప్రేరణ ఫుడ్ వేసిన విధానం తనకు బాధకలిగించిందని, ఎవరికైనా ఆకలేగా అని విష్ణుప్రియ ఎమోషనల్ అయింది. బిగ్ బాస్ 8 తెలుగు సెప్టెంబర్ 18వ తేది ఎపిసోడ్ ప్రోమో చూస్తే.. బిగ్ బాస్ తెలుగు 8 సీజన్‌లో ప్రస్తుతం మూడో వారం రేషన్ టాస్క్ జరుగుతోంది. సెప్టెంబర్ 17వ తేది ఎపిసోడ్‌లో బెలూన్ టాస్క్‌లో బాగానే ఫైట్ జరిగింది. సంచాలక్‌గా ఉన్న సోనియా ఆకుల తన టీమ్‌కు ఫేవర్‌గా చేసిందని యష్మీ ఫైర్ అయింది. అది కంటిన్యూ చేస్తూనే బిగ్ బాస్ తెలుగు 8 సెప్టెంబర్ 18వ తేది ఎపిసోడ్ ప్రోమోను స్టార్ట్ చేశారు.

### సోనియా విషయంలో గొడవ

"స్టిక్స్ విరిగిపోతే గేమ్ ఆపాలని సంచాలక్ చెప్పారు. కానీ, మీరు ఆగలేదు. మీ సంచాలక్ బెలూన్స్‌ను బాక్స్‌లోకి పంపకుండా ఎందుకు సైలెంట్‌గా ఉంది" అని నిఖిల్‌తో గొడవ పెట్టుకుంది యష్మీ. అరవకు అని నిఖిల్ అన్నాడు. నేను అరుస్తానని యష్మీ అంటే.. అయితే, పక్కకు వెళ్లి అరువు, నువ్వు ఎవరు నాకు చెప్పడానికి అని నిఖిల్ ఫైర్ అయ్యాడు. అలా ఇద్దరూ సోనియా విషయంలో గొడవపడ్డారు.

### కింద ఉన్న బెలూన్స్

"వాళ్లిద్దరూ ఈక్వెల్‌గా మిస్టేక్ చేసినప్పుడు గేమ్‌లో ఫస్ట్ లైన్ (రూల్) ఉందిగా ఒంటిమీద ఉన్న బెలూన్ అని. ఎందుకు ఆ నిర్ణయం తీసుకోలేదు. అవి కాకుండా కింద ఉన్న బెలూన్స్ ఎందుకు తీసుకుంది" అని ప్రేరణతో యష్మీ చెప్పుకొచ్చింది. తర్వాత సోని యా తల నిమురుకుంటూ కనిపించింది.

### మహారాణిలా ఉండాలా

"బ్రీతింగ్ ప్రాబ్లమ్ ఉంటే.. అది వాళ్ల వీక్‌నెస్. అంత ప్రాబ్లమ్ ఉంటే నబీల్ రావాలి, లేదా

ఆ ది త ` య

రావాలి" అని పృథ్వీ చెప్పాడు. "నేను అడిగితే అన్ని చూసుకోవాల అని అంటుంది. ఇలా చేస్తూ అన్ని చూసుకోడానికి అవదా.. సంచాలక్ అంటే మహారాణిలా ఉండాలా" అని యష్మీ అంది. "మనోడు ఒక కాలు బయట పెట్టి, ఒకటి లోపల పెట్టి కొడుతుండు" అని నిఖిల్ అన్నాడు.

### అది నా స్ట్రాటజీ

"నా వెనుక రెండు బెలూన్స్ ఉన్నాయి కాబట్టి వాటిని కాపాడుకునేందుకు నేను బయటకు వెళ్లా. అది నా స్ట్రాటజీ" అని అభయ్ చెప్పుకొచ్చాడు. కట్ చేస్తే విష్ణుప్రియ ఏడుస్తూ కనిపించింది. ఏమైందని అంతా అడిగారు. "ప్రేరణ ఫుడ్ విషయంలో. నాకు తను వేసిచ్చిన విధానం హర్టింగ్‌గా ఉంది" అని ఏడ్చేసింది విష్ణుప్రియ.

### విసిరేసినట్లుగా

"వేసిచ్చే ఆ విల్లింగ్‌నెస్ ఉంటుంది కదా అది మిస్ అయింది" అని మణికంఠ అన్నాడు. "ఫుడ్ వేస్తారు చూడు" అని విష్ణుప్రియ అంటే.. "విసిరేసినట్లు గానా" అని నిఖిల్ అన్నాడు. అడుక్కునేవారికి ఫుడ్ వేసినట్లుగా అని అక్కడ విష్ణుప్రియ చెప్పినట్లుగా తెలుస్తోంది. "కాదురా.. ఎవరికైనా ఆకలే కదా" అని విష్ణుప్రియ కన్నీరుమున్నీరు అయింది.

### ఏమైనా చేసుకో పో..

"తీసుకో.. తీసుకో పో" అని అన్నానా అని ప్రేరణ చెప్పుకొచ్చింది. "తను ఇలా వేసిచ్చిందా లేదా.. నువ్ చూశావ్ కదా" అని మణికంఠను విష్ణుప్రియ అడిగింది. కట్ చేస్తే "ప్రేరణ, విష్ణుప్రియ కూర్చుని ఉన్నారు. ఇలాంటి యాటిట్యూడ్ నాకు చూపించకు ప్లీజ్" అని ప్రేరణతో మణికంఠ అన్నాడు. "ఏమైనా చేసుకో పో.. పో.." అని ప్రేరణ రూడ్‌గా అంది.

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

www. suryaa.com

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024





# జానీ... గెటవుట్?

## లైంగిక వేధింపుల కేసు
## జానీ మాస్టర్ కు తెలుగు ఫిలిం ఛాంబర్ షాక్

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపుల వ్యవహారం టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో దుమారం రేపుతోంది. ఈ ఉదంతంపై ఇప్పటికే పోలీసులు కేసుల నమోదు చేశారు. అయితే టాలీవుడ్ లో లైంగిక వేధింపుల పరిష్కార కమిటీ ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించింది. కొరియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడి బాధ్యతల నుంచి జానీ మాస్టర్ ను తాత్కాలికంగా తప్పించాలని కమిటీ సిఫార్సు చేసింది. పని ప్రదేశాల్లో మహిళలకు చలన చిత్ర పరిశ్రమ ధైర్యాన్ని ఇవ్వలేకపోతుందంటూ ఆవేదన వ్యక్తంచేసింది. చిత్ర పరిశ్రమలో మహిళలు వేధింపులకు గురయితే ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని..వారి వివరాలను గోప్యంగా ఉంచుతామంటూ స్పష్టం చేసింది.

హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ లో సమావేశమైన ఆ కమిటీ కన్వీనర్ దామోదర ప్రసాద్, ఛైర్ పర్సన్ ఝాన్సీ, సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, వివేక్ కూచిబొట్ల, ప్రగతి, సామాజిక కార్యకర్త రామలక్ష్మి,న్యాయవాది కావ్య మండవలు పలు విషయాలను మీడియాకు వెల్లడించారు. అవకాశాలు పోతాయని చాలా మంది అమ్మాయిలు తమకు జరుగుతున్న అన్యాయంపై ఫిర్యాదు చేయడానికి వెనకాడుతున్నారని అన్నారు. జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు సంబంధించి బాధిత యువతి ముందే తమ కమిటీని ఆశ్రయించినట్లు వెల్లడించారు. టాలెంట్ ఉన్న అమ్మాయిలకు పరిశ్రమలో ఎప్పుడూ అవకాశాలు ఉంటన్నాయన్నారు ఝాన్సీ. ఈ విషయంలో బాధిత యువతికి ఓ పెద్ద నిర్మాణ సంస్థ, ఓ అగ్ర నటుడు ఛాన్స్ ఇచ్చారని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో గతంలో నియమించిన కమిటీ రిపోర్టు..బయటకు వస్తే పటిష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకునేందుకు అవకాశం ఉంటుందని ఝాన్సీ తెలిపారు. గతంలో పరిశ్రమలు లైంగిక వేధింపుల కేసులు చాలా నమోదు అయ్యాయని..కొన్ని తమ దృష్టి రావడం లేదని తమ్మారెడ్డి భరద్వాజ తెలిపారు. తమ కమిటీ దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నప్పటికీ తమ వంత బాధ్యతగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.




అమ్మాయిలకు ఎదురయ్యే సమస్యలకు పరిశ్రమ భరోసా ఇవ్వకపోవడం వల్లే ఇలాంటి అఘాత్యాలకు పాల్పడుతున్నారని తమ్మారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పుడు టాలీవుడ్ లో అలాంటి అలెర్ట్ బెల్స్ మోగుతున్నాయి. ఓ మహిళా కొరియోగ్రాఫర్ తనపై జానీ మాస్టర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు అని పోలీస్ కేసు పెట్టింది. దీంతో జానీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇప్పుడు జానీ మాస్టర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ వ్యవహారంపై టాలీవుడ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో జానీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇప్పుడు జానీ మాస్టర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ వ్యవహారంపై టాలీవుడ్ కూడా ఫోకస్ పెట్టింది. తెలుగు చిత్రపరిశ్రమలో లైంగిక వేధింపులపై విచారణకు సంబంధించి ఏర్పాటుచేసిన.. పరిష్కార ప్యానెల్ ముందుకు ఈ అంశం వెళ్లింది. మరిప్పుడు ఈ కేసులో ఏం తేలనుంది? చిత్రపరిశ్రమ పరంగా టాలీవుడ్ దీనికి ఎలాంటి పరిష్కారం చూపనుంది? బాధితురాలి విషయంలో జానీ ఎలాంటి దారుణాలకు పాల్పడ్డాడు? ఆ లేడీ కొరియాగ్రాఫర్ ఎదుర్కొన్న కష్టాలేంటి? ఇబ్బందులేంటి? తెలుగు చిత్రపరిశ్రమ.. బాధితురాలికి ఎలాంటి భరోసా ఇచ్చింది? జానీ మాస్టర్ కేసులో బాధితురాలిది మధ్యప్రదేశ్. ఆమె **2017**లో ఓ డ్యాన్స్ షోలో పాల్గొంది. ఆ షో కు జడ్జ్‌గా జానీ మాస్టర్ ఉన్నాడు. ఆ కార్యక్రమంలో బాధితురాలి పెర్ ఫార్మెన్స్ ఆయనకు నచ్చింది. తన దగ్గర డ్యాన్స్ అసిస్టెంట్ గా ఛాన్స్ ఇస్తానన్నాడు. చెప్పినట్టుగానే ఆయన ఛాన్స్ ఇచ్చాడు. **2019**లో జానీ తనకు కాల్ చేశాడని.. తన టీమ్ లోకి ఆహ్వానించాడని చెప్పింది. **70**వ నేషనల్ అవార్డ్స్ లో జానీ మాస్టర్ కి బెస్ట్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ అవార్డు ప్రకటించారు. డాన్స్ మాస్టర్ షేక్ జానీ బాషాపై నార్సింగి పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బాధితురాలు మైనర్‌గా ఉన్న సమయంలోనే లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ముంబయి హొటల్‌లో జానీ మాస్టర్ తనపై లైంగిక దాడి చేశారని బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు పోక్సో యాక్ట్‌ను ఎఫ్ఐఆర్‌లో యాడ్ చేశారు. జానీ మాస్టర్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, ఆయన్ని పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారని సమాచారం. జానీ మాస్టర్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని రాయదుర్గం పీఎస్‌లో ఓ యువతి కంప్లైంట్ ఇచ్చింది. తనపై అత్యాచారం చేశాడని, బెదిరించి గాయపరిచాడని ఆరోపించింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో జానీ మాస్టర్‌పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు... కేసును నార్సింగి పీఎస్ కు బదిలీ చేశారు. అవుట్ డోర్ షూటింగ్ సమయాల్లో జానీ మాస్టర్ తనను లైంగికంగా వేధించాడని యువతి ఫిర్యాదు చేసింది. నార్సింగిలోనూ తనపై లైంగిక దాడి జరిగిందని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. **2017**లో ఒక టీవీ షోలో జానీ మాస్టర్ తనకు పరిచయమైనట్లు బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత జానీ మాస్టర్ టీమ్‌లో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ చేరానన్నారు. ఒక షో కోసం జానీకో కలిసి తాను ముంబయికి వెళ్లానని, అక్కడి హొటల్లో జానీ మాస్టర్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో తెలిపింది.

## పరారీలో జానీ మాస్టర్

అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆయన ఇంటి వద్ద లేకపోవడంతో పాటు ఫోన్ కు కూడా అందుబాటులోకి రాలేదని పోలీసులు అంటున్నారు. దీంతో జానీ మాస్టర్ కోసం నార్సింగి పోలీసులు గాలింపు చేపట్టారు. జానీ మాస్టర్ లద్దాక్ లో ఉన్నారన్న సమాచారంతో నాలుగు టీమ్ లు ఆయన కోసం బయలుదేరారని సమాచారం. ముందు ఆయన నెల్లూరులో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అయితే అక్కడ లేరని స్థానిక పోలీసుల నుంచి సమాచారం వచ్చిందని నార్సింగి పోలీసులు తెలిపారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

# హిందీ స్పెషల్?

## బిగ్ బాస్ హౌజ్‌లోకి ఆ ఇద్దరు టాప్ తెలుగు హీరోయిన్లు

## ఆర్జీవీ సినిమాల బోల్డ్ నటి కూడా..



బిగ్ బాస్ 18 హిందీ హౌజ్ లోకి ఇద్దరు తెలుగు హీరోయిన్లు వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకప్పుడు తెలుగులో హిట్ సినిమాల్లో నటించిన ఈ ఇద్దరితోపాటు ఆర్జీవీ సినిమాల్లో బోల్డ్ క్యారెక్టర్స్ చేసిన మరో నటి కూడా హౌజ్ లో సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. బిగ్ బాస్ 18 సీజన్ త్వరలోనే ప్రారంభం కాబోతున్న విషయం తెలిసిందే. ఓవైపు తెలుగు, మరాఠీ, కన్నడలాంటి భాషల్లో ఇప్పటికే కొత్త సీజన్లు ప్రారంభం కాగా.. ఇప్పుడు హిందీలోనూ రాబోతోంది. ఈ సీజన్ కు మరోసారి బాలీవుడ్ సీనియర్ హీరో సల్మాన్ ఖాన్ హోస్ట్ గా తిరిగి రానుండగా.. ఒకప్పుడు తెలుగులో నటించిన హీరోయినట్లు హౌజ్ లోకి రానున్నట్లు తెలుస్తోంది.

### బిగ్ బాస్ 18లోకి ఆ ఇద్దరు..

బిగ్ బాస్ ఇండియాకు పరిచయం అయింది హిందీ ద్వారానే అన్న విషయం తెలుసు కదా. 2006లో తొలిసారి జరిగిన ఈ రియాల్టీ షో.. ఇప్పుడు 18వ సీజన్ జరుపుకోబోతోంది. బిగ్ బాస్ ఓటీటీ సీజన్ 3కి దూరంగా ఉన్న హోస్ట్ సల్మాన్ ఖాన్ ఈ కొత్త సీజన్ తో తన ఫేవరెట్ టీవీ షోకి తిరిగి రానున్నాడు. అయితే తాజాగా వస్తున్న వార్తల ప్రకారం.. ఈసారి ఇద్దరు తెలుగు సినిమాల హీరోయిన్లు కూడా కంటెస్టెంట్లుగా ఉండబోతున్నారు. వాళ్లలో ఒకరు సమీరా రెడ్డి కాగా.. మరొకరు అనిత. ఈ ఇద్దరూ ఒకప్పుడు మంచి హిట్ తెలుగు సినిమాల్లో నటించారు. ఉదయ్ కిరణ్ నటించిన నువ్వు నేనుతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన అనిత.. ఆ తర్వాత పెద్దగా హిట్స్ అందుకోలేదు. ఇక అటు సమీరా రెడ్డి.. జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి అశోక్, నరసింహుడు లాంటి మూవీస్ లో నటించింది.

ఈ ఇద్దరు హీరోయిన్లు ఇప్పుడు బిగ్ బాస్ హౌజ్ లోకి వస్తున్నట్లు సమాచారం. వీళ్లే కాదు బాలీవుడ్ తోపాటు ప్రముఖ దర్శకుడు ఆర్జీవీ డైరెక్ట్ చేసిన పలు బోల్డ్ సినిమాల్లో నటించిన ఇషా కొప్పికర్ కూడా ఈసారి హౌజ్ లోకి రానుంది. దీంతో ఈ కొత్త సీజన్ ప్రారంభానికి ముందే ఎంతో ఆసక్తి రేపుతోంది.

### బిగ్ బాస్ 18 గురించి..

బిగ్ బాస్ 18 సీజన్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సీజన్ టీజర్ కూడా సోమవారం (సెప్టెంబర్ 16) రాత్రి రిలీజ్ చేశారు. టైమ్ కా తాండవ్ అంటూ ఈ కొత్త సీజన్ కు మరోసారి సల్మాన్ ఖాన్ హోస్ట్ గా తిరిగి వస్తున్నాడు. ఈ కొత్త సీజన్ ఎప్పుడు ప్రారంభం కానుందన్నది మాత్రం వెల్లడించలేదు. ఇక ఈ షోలో గతంలో ఖత్రోంకీ ఖిలాడీ రియాల్టీ షోలో ఫైనల్ చేరిన నియా శర్మ కూడా రాబోతున్నట్లు తెలుస్తోంది. ఆమెనే ఈసారి కన్ఫమ్ అయిన తొలి కంటెస్టెంట్ అని భావిస్తున్నారు. 2006లో ప్రారంభమైన ఈ బిగ్ బాస్ హిందీ షోలో రాహుల్ రాయ్ తొలి విజేతగా నిలిచాడు. గతేడాది జరిగిన చివరి సీజన్లో ఎంసీ స్టాన్ ట్రోఫీ గెలుచుకున్నాడు.



సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024





బిగ్ బాస్ తెలుగు సీజన్‌లో సందడి చేసిన భామ తేజస్వి.. ఆ షోలో తన అందచందాలతో పాటు అల్లరితో కుర్రకారులో యమ క్రేజ్ తెచ్చుకుంది. అంతేకాదు ఈ భామ కేరింత, ఐస్ క్రీమ్, జత కలిసే సినిమాల్లో నటించి తన అందాలతో అదరగొట్టింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌లలో నటిస్తోన్న ఈ భామ వీలున్నప్పుడల్లా హాట్ ఫోటో షూట్‌లు చేస్తూ కేక పెట్టిస్తోంది. సినిమాలతో కంటే బిగ్ బాస్ షో వల్ల మరింతగా పాపులర్ అయ్యింది ఈ తెలుగు అందం. ప్రస్తుతం ఈ భామ కమిట్‌మెంట్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా తేజస్వి కొన్ని సంచలన విషయాలను పంచుకుంది. ఇండస్ట్రీలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి మాట్లాడుతూ.. ఓ సారి సుమారు 30 మంది తాగొచ్చి తనను ఎటాక్ చేశారని.. ఆ సమయంలో ఎంతో బాధపడ్డానని తెలిపింది.

సినిమా ప్రత్యేక అనుబంధం
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



సినిమా ప్రత్యేక అనుబంధం
స్వేచ్ఛ దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



గోపికా పాలట్ చిరక్కరవీట్టిల్ ఆమె రంగస్థల పేరు మహిమా నంబియార్‌తో ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా తమిళం మరియు మలయాళ చిత్రాలలో పని చేస్తుంది. ఆమె కార్యస్థాన్ (2010)తో అరంగేట్రం చేసింది. మహిమా నంబియార్ భారతదేశానికి చెందిన సినిమా నటి. ఆమె 2010లో మలయాళం సినిమా కార్యస్థాన్ సినిమా ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టి మలయాళం, తమిళ సినిమాల్లో నటించింది. మహిమా నంబియార్.

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024








సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
తేజస్వీ మదివాడ